Visakhapatnam Port Authority Chairman, Sri K.Rama Mohana Rao, IAS at the inaugural event of "Skill Development program for Unemployed Youth" at Centre of Excellence in Maritime & Shipbuilding Centre of Excellence for Maritime & Shipbuilding.

సాక్షి

## ఉపాధి ఆధారిత శిక్షణ ప్రారంభం



ప్రారంభిస్తున్న పోర్టు చైర్మన్ రామ్మోహనరావు

సింథియా(విశాఖ పశ్చిమ): సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్ మారిటైం అండ్ షిప్ బిల్డింగ్(సెమ్స్) ఆవరణలో విశాఖపట్నం పోర్టు అథారిటీ సహకారంతో నిరుద్యోగ యువతకు ఉపాధి ఆధారిత శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. సీడాప్ సౌజన్యంతో సుమారు 100 మంది యువతకు డిజైన్, ఆటోమేషన్ అండ్ మెకాట్రానిక్స్, సీఎన్‌సీ సెట్టర్ కం ఆపరేటర్, ప్రొడక్ట్ లైఫ్ సైకిల్ మెనేజ్‌మెంట్ కోర్సులో ఇక్కడ శిక్షణ ఇవ్వనున్నారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని పోర్టు చైర్మన్ రామ్మోహనరావు జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. ప్రభుత్వం ఇచ్చే శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని యువతకు సూచించారు. అనంతరం ఆయన సెమ్స్ ల్యాబ్‌లను సందర్శించారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ ఎస్.శ్యాంప్రసాద్‌రెడ్డి, ఆళ్ల కల్యాణి, సెమ్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కమాండర్ గోపికృష్ణ శివ్వాం, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సేతు మాధవన్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

## 'సెమ్స్'లో ఉచిత శిక్షణ ప్రారంభం



జ్యోతి వెలిగిస్తున్న వీపీటీ ఛైర్మన్ రామమోహన్‌రావు

సింధియా, న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతం సింధియాలోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ మారిటైం అండ్ షిప్‌బిల్డింగ్స్ (సెమ్స్)లో నిరుద్యోగులకు ఉచితంగా ఏర్పాటు చేసిన నైపుణ్య శిక్షణను వీపీటీ(విశాఖ పోర్టు ట్రస్ట్) ఛైర్మన్ కె.రామమోహన్‌రావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. శనివారం సెమ్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్, సీడాప్ సంయుక్తంగా వంద మంది అభ్యర్థులకు వివిధ అంశాల్లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. సెమ్స్ ప్రతినిధులు గోపీకృష్ణ శివ్వాం (రిటైర్డ్ కమాండర్), సేతు మాధవన్, సీడాప్ ప్రతినిధులు శ్యామ్‌ప్రసాదరెడ్డి, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

Date : 18/12/2022 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo : 04